# ఆడపడుచు అర్ధమొగుడు

పెదపూడి రాజ్యలక్ష్మీదేవి

ఆరేళ్ళక్రితం నాకూ నా స్నేహితురాలు సరోజకీ జరిగిన సంభాషణ యిది. వంటింటి ముచ్చట్ల దగ్గ ర్నుంచి ప్రపంచ రాజకీయాల వరకూ అనేక విష యాలు మా మధ్య దొర్లాయి.

మాటల సందర్భంలో సరోజ వాళ్ళ అన్నయ్యకి సంబంధం కుదిరిన సంగతి చెబుతూ "రేపు ఆ వచ్చే పిల్ల ఎటువంటిదవుతుందోనే! రేపు పెళ్ళ య్యాక మా అన్నయ్య మమ్మల్ని సరిగా చూస్తాడో లేదో-!" అన్న సందేహాన్ని వెలిబుచ్చింది.

"అంటే-?" అన్నాను ఆశ్చర్యంగా.

"ఇప్పుడైతే సెలవు లిచ్చినప్పుడల్లా ఇక్కడికి వస్తున్నాడు. అమ్మకీ నాకూ ప్రతి పండుగకూ చీరలు కొనిపెడుతున్నాడు. సినిమాలకి తీసుకు వెడుతున్నాడు. రేపు పెళ్ళయితే ఇప్పట్లా తరుచు రాలేడు కదా! ఆ వచ్చే వదిన అన్నయ్యని మార్చేస్తుందేమోనని భయంగా వుందే రాజా! లోకంలో ఎందర్ని చూడటం లేదు? మా అన్నయ్య అసలే అమాయకుడు. వాడిని కొంగుకు కట్టుకు తిరుగుతుందేమోనని భయమేస్తోంది. నా మట్టుకు నాకు అన్నయ్య పెళ్ళి చేసుకోకుండా వుంటేనే బాగుంటుందనిపిస్తోంది."

విద్యావతి, సంస్కారవంతురాలు అయిన నా స్నేహితురాలి మాట తీరుకు, ఆలోచనా సరళికి విస్తుపోయాను.

కాస్త తేరుకున్నాక, "సరోజా! నువ్వేనా యిలా మాట్లాడుతున్నది....?" అన్నాను.

"వున్న మాట అన్నాను. ఏం -?" అన్నది సరోజ తల ఎగరేసి.

"ఈ మాటలు నీ అంతట నువ్వే అంటు న్నావా? లేక మీ ఇంట్లో వాళ్ళ ద్వారా నీ బుర్ర లోకి ట్రాన్స్‌ఫర్ అయ్యాయా?" అన్నాను చివరి మాట ఒత్తిపలుకుతూ.

"భావాలు ఎవరివైతేనేం లే ఏం తప్పా—?" అంటూ మళ్ళీ ప్రశ్నించింది సరోజ నా కళ్ళల్లోకి సూటిగా చూస్తూ.

"అహ! అంతమాట నేను అనగలనా? ఒక రకంగా రైటే - నీ దురాలోచనకు చాలా సంతో షంగా వుందే!"

నా మాటల్లోని వ్యంగ్యాన్ని అర్థం చేసుకోలేని సరోజ నేను దూరాలోచన అని అన్నాననుకుని మరి కాస్త వుత్సాహాన్ని పుంజుకుని లోకంలో పెళ్ళి అయీ అవగానే కొత్త పెళ్ళికూతురు భర్త మనసు ఏ విధంగా విరవడం మొదలెడుతుందో సోదాహరణంగా చెప్పుకొచ్చింది.

ఓపిగ్గా అంతా విని, "నే నొక్కమాట చెప్తు తాను, వింటావా సరోజా?" అన్నాను.

"ఏమిటీ?" చీర కుచ్చెళ్ళు సర్దుకుంటూ ఓరగా చూసింది సరోజ.

"రేపు ఆ వచ్చే వదినమ్మ మీ అన్నయ్యని మార్చేసి మీకు కాకుండా ఎక్కడ చేస్తుందో అన్న భయాన్ని వెలిబుచ్చావు. అలాగే భవిష్యత్తులో నీ పెళ్ళయ్యాక నీ ఆడపడుచు కూడా అచ్చు యిప్పుడు నువ్వాలోచించినట్లే ఆలోచిస్తే—!" అంటూ నాన్చేసి సరోజ ముఖ కవళికలను పరీ క్షించాను.

అంతవరకూ నవ్వుతూ వున్న సరోజ మొహం ముడుచుకు పోయింది.

"నేనేం అలాంటి దాన్ని కాను." అన్నది సీరియస్‌గా.


దాని వాలకం చూసి పక్కుమని నవ్వేశాను.

"ఓసి పుడుకుమోతా! ప్రతి ఆడపిల్లా నీలాగే ఆలోచిస్తుందే! ప్రతి కన్నెపిల్లా తన వైవాహిక జీవితం గురించి నీలాగే తీపితీపి కలలు కంటుందే!" అంటున్న నావేపు వింతగా చూసింది సరోజ.

అదేం గమనించనట్లుగా నా ధోరణిలో నేను చెప్పుకు పోసాగాను. "పెళ్ళి కాగానే కలలు కనే కాటుక కళ్ళతో, పసుపు రాసిన పచ్చటి పాదాలతో అత్తవారింట్లో అడుగు పెట్టిన ఆ ముగ్ధ భర్త వైపు ఆరాధనగా చూస్తుంది. బావగార్లను, మామగారిని చూసి భయభక్తులతో కళ్ళు వాల్చుకుని తొలగి పోతుంది. అత్తగారిని గౌరవిస్తుంది. తోడికోడ ళ్ళను, ఆడపడుచులను అభిమానిస్తుంది. తన యీడు వారయితే మనసు విప్పి చెప్పుకుని మరింత చేరువ కావాలని వాంఛిస్తుంది.

కొత్త వాతావరణానికి అలవాటు పడవలసిన ఆ యింటి కొత్త కోడల్ని అంతా సానుభూతితో అర్థం చేసుకుని చేయూత నివ్వాలి. అలవాట్ల లోనూ, ఆచార వ్యవహారాలలోనూ తెలియని తనంలో భిన్నంగా ప్రవర్తించిందనుకో, ఆ విష యాల్ని ఆమెకు సున్నితంగా తెలియ చెప్పాలి. అయినవాళ్ళనందర్నీ వదులుకుని కొత్త వాళ్ళ మధ్య మనుగడ సాగించాలని వచ్చిన ఆ అమ్మాయి పట్ల అనురాగాభిమానాల్ని చూపిస్తే, ఆ అమ్మా యికి కూడా కన్నతల్లిని మరిపించే అత్తగారిపట్ల- ఆ కుటుంబ సభ్యులపట్ల పూజ్యభావం అనురాగం కలుగుతాయి. ఆ సంసారం తనది. అందులోని వ్యక్తులంతా తన్నభిమానిస్తారు. ఇంతకంటె ఏ ఆడదానికైనా జీవితంలో ఏం కావాలి? ఇంతకంటె గొప్పవరం వేరే ఏం కోరుకుంటుంది చెప్పు....? ఆ స్టేజి కొచ్చాక తన సంసారం కోసం ఏ విధ మైన త్యాగమైనా చెయ్యడానికి వెనుకాడదా గృహిణి. తన చుట్టూ వున్నవారికి వెలుగుల్ని పంచి యిస్తూ, తనని తాను దహించి వేసుకునే కొవ్వొత్తి అవుతుందామె. అలా కాకుండా కోడలు కాపురానికి వచ్చిన క్షణం నుంచీ ఆమె నిలబడితే తప్పు, కూర్చుంటే తప్పు. చివరికి కన్నవారు వచ్చినా అత్తగారి ముందు తప్ప వాళ్ళతో మాట్లాడ కూడదు. పుట్టింటివారికి వుత్తరాలు రాయకూడదు.

# భానుమతీ రామన్



ఇటీవల మద్రాసు స్టాన్లీ వైద్య కళాశాల ఆవరణలో - రాష్ట్ర వైద్య కళాశాలల మధ్య ఆటల పోటీలు (ఇంటర్ మెడికో స్పోర్ట్స్ ఫెస్టివల్) జరిగాయి. అందులో స్త్రీలకు జరిగిన షటిల్‌కాక్, టేబుల్ టెన్నిస్ - పోటీలలో పాల్గొని విశేషమైన సామర్థ్యం ప్రదర్శించి మూడు ఛాంపియన్ షిప్పులు సాధించి అందరి దృష్టినీ ఆకర్షించింది కుమారి భానుమతీ రామన్.

మద్రాసు వైద్య కళాశాలలో ఎం.బి.బి.యస్. చివరి సం॥ చదువుతున్న కుమారి భానుమతి తండ్రిగారికి క్రికెట్ అంటే ఎంతో ఉత్సాహం. సదర్న్ రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆయన. తల్లి కూడా క్రీడాకారిణి కావడంతో భానుమతికి చిన్నప్పటినుంచే ఆటలంటే ఆసక్తి ఏర్పడింది. తల్లిదండ్రులు అందించిన ప్రోత్సాహం వల్ల తన సామర్థ్యానికి మరింత మెరుగులు దిద్దుకో గల్గింది.

"మా నాన్నగారి ఉద్యోగరీత్యా గత ఐదేళ్ల ముందు వరకు మైసూరులోనూ ఆ తర్వాత బెంగళూరులోనూ విద్యాభ్యాసం చేశాను. ఎస్. ఎస్. ఎల్. సి - నిర్మలా కాన్వెంటులోనూ, బెంగళూరు మౌంట్ కార్మెల్ కళాశాలలో పి. యు. సి. చదివేప్పుడూ నేనే కర్ణాటక రాష్ట్ర- జూనియర్, సీనియర్ షటిల్‌కాక్ చాంపియన్‌ని. మా తండ్రిగారు మద్రాసుకు బదిలీ కావడంతో మద్రాసు వైద్య కళాశాలలో చేరాను. షటిల్ కాక్‌లో కూడా మరింత శ్రద్ధ కనబరుస్తూ అభ్యాసం చేయడం ప్రారంభించాను. హైదరాబాదు, కలకత్తా, బొంబాయి, ఢిల్లీ, గౌహతి, గోరక్ పూర్, లూథియానా, ఉదయపూర్ మొదలైన నగరాలలో జరిగిన ఆలిండియా ఇంటర్‌స్టేట్ పోటీలలో పాల్గొన్నాను. అఖిల భారత వనితా క్రీడోత్సవాల (ఆలిండియా విమెన్స్ స్పోర్ట్స్ ఫెస్టివల్)లో పాల్గొని వరుసగా రెండుసార్లు గెలుపొందాను. మూడోసారి గెలుపొంది 'హేట్రిక్' సాధించగల నన్న విశ్వాసం నాకు వుంది" అన్నారు ఆమె.

ఎం. బి. బి. యస్ పూర్తి కాగానే పై చదువులు చదివి పోస్టు గ్రాడ్యుయేట్ కావాలని కోరుకునే భానుమతి-షటిల్‌కాక్‌లోనే కాకుండా బాడ్మింటన్, టెన్నిస్ ఆటలలో కూడా శిక్షణ పొంది నేర్పు, సామర్థ్యం సంపాయించింది. కుట్టుపని, ఎంబ్రాయిడరీ అంటే కూడా ఇష్టం.

వింటున్నావా సరోజా! యీ రకంగా ఆ అమ్మాయిని హద్దుల్లో పెట్టి ఆమె లేత హృదయాన్ని సూటీ పోటీ మాటలతో చిత్రహింసల పాలు చేసి, అదే 'పెద్దరికానికి చిహ్నం' అని భావించే అత్తగారిపట్ల ఆ అమ్మాయికి వుండే గౌరవం రోజు రోజుకీ తగ్గిపోతుంది. గౌరవమూ - ప్రేమాభిమానాలూ యిచ్చి పుచ్చుకోవాల్సినవి. సరోజా — నా మాటలు విన్నావు కదూ! భవిష్యత్తులో రాబోయే మీ వదిన గురించిన నీ ఆలోచనలంతా ఆరోగ్యకరమైనవి కావే! నీ మనసులో ఇప్పుడే ఇలాంటి ఆలోచనలు వేళ్ళు పాతుకుంటున్నాయా అంటే రేపు ఆ పూర్‌గర్ల్ నడిచిన ప్రతి అడుగులోనూ, మాట్లాడిన ప్రతి మాటలోనూ నీకు పెడర్థమే తోస్తూ వుంటుంది. కొత్తగా పెళ్ళయిన ఆ జంట సరదాగా బీచ్‌కి వెళ్ళినా, ఏకాంతం కోసం మూన్ లైట్ వాక్‌కి వెళ్ళినా అందులో నీకు తప్పే కనిపిస్తుంది. 'చూశావా అన్నయ్య నన్ను రమ్మని పిలిచాడు కాదు.' అని నీలో నువ్వు వాపోతావు. అది సహజం. ఎప్పుడూ నువ్వు లేకుండా ఎక్కడికీ వెళ్ళని అన్నయ్య వదినతో వెళ్ళాలనుకుంటున్నాడంటే ఆ సందర్భాన్ని నువ్వు ఎనలైజ్ చేసుకుని అర్థం చేసుకోవాలి. పెళ్ళయిన కొత్తల్లో దంపతులు ఏకాంతంగా వుండాలనీ, ఏవో స్వీట్ నథింగ్స్ చెప్పుకుంటూ ఒకరి ఒడిలో ఒకరు కరిగిపోవాలనీ కోరుకుంటూ వుంటారు. ఒకవేళ వాళ్ళు మర్యాదకి నిన్ను ఆహ్వానించినా నువ్వు వెళ్ళే సందర్భం కాదది. అన్నా వదినలకి కాస్త ఏకాంతం కల్పించాలనే ఇంగితం నీ కుండాలి. అసలు నువ్వే వాళ్ళను ప్రోత్సహించి పంపించాలి. నువ్వు నీ అన్నయ్యపట్ల నడుచుకున్నట్లే వదినపట్ల కూడా ప్రవర్తించావంటే మీ వదిన 'మా ఆడపడుచు ఎంతమంచిది-! మా ఆయన కన్న మంచిది.' అని మురిసిపోతుంది."

"అబ్బపోదూ! ఏం ఉపన్యాసం యిచ్చావు!" దీర్ఘం తీస్తూ నవ్వింది సరోజ.

"నీ వాలకం చూస్తుంటే మీ అన్నయ్యా వదినలతో హనీమూన్‌కి కూడా తయారయేలా వున్నావ్." అన్నా నేనూ నవ్వుతూ.

"ఛ....పో....నువ్వింత నీతి బోధ చేసాక కూడానా....!" కిలకిల నవ్వుతూ నా బుగ్గ గిల్లింది సరోజ.

"చంపావే....! నీకేమొచ్చినా పట్టలేం...." అంటూ బుగ్గ తడుముకున్నాను.

"రేపు పెళ్ళయితే నువ్వూ కోరుకుంటావు. మా ఆయనతో కలిసి సినిమాకి వెడితే బాగుండును. బీచ్‌కి వెడితే బాగుండును....అని" అంటూ హాస్యమాడాను.

"పూ...." తెచ్చిపెట్టుకున్న చిరుకోపంతో సిగ్గుపడుతున్న సరోజ ఎంతో అందంగా కనిపించింది నా కళ్ళకి.

కొంచం ఆగి యిలా అన్నాను.

"చూడు సరూ....ఆడపిల్లకెప్పుడూ పుట్టింటి ఆశ వుంటుంది. కాదనను. కానీ నీ ఆశ తీర్చుకుందుకోసం మీ అన్నయ్య ఆజన్మాంతం బ్రహ్మచారిగా వుండే బాగుండుననే కోరిక మాత్రం మహాదారుణమైనదే....! మొన్న మీ అమ్మగారికొక సూచన చేసాను, 'ముందు సరోజ పెళ్ళయ్యాకే అబ్బాయి పెళ్ళి తలపెట్టకూడదా....?' అని."

"అమ్మ ఏమంది....?" కుతూహలంగా అంది సరోజ.

"వాడి వయస్సు మీరిపోతోంది. హోటలు భోజనం తినలేక నానా అవస్థా పడుతున్నాడు. సరోజకేం తొందర? యింకా చదువుకుంటోంది కదా!" అన్నారావిడ, కాని నా వుద్దేశం నీ పెళ్ళే ముందయితే మంచిదని. ఏదో మీకాస్త చేదోడు వాదోడుగా వుంటున్నాడు కదా! రేపు పెళ్ళయితే అతడికీ ఒక సంసారం ఏర్పడుతుంది. ఖర్చులు పెరుగుతాయి. ఈ కాలానికి తగ్గట్టు పిల్లలు కూడా పుడితే మరి ఖర్చులకేం లోటుండదు కదా! మనవి

నెల జాతాల మీద ఆధారపడ్డ సంసారాలు, పిల్లల పాలడబ్బాలు, మెడికల్ బిల్లులు, అనేక విధాలుగా పెరుగుతాయి ఖర్చులు. మరి అటువంటి పరిస్థితుల్లో పూర్వంలా మీకు డబ్బు పంపగలడా? పంపినా కొద్ది మొత్తం పంపగలడు కాని మునపట్లా మీ మీద ధారాళంగా ఖర్చు పెట్టలేడు కదా....కొంచం ఆలోచించుకుని మీ వదిన్ని కనికరించవే సరూ'' అంటూ పూర్తి చేసాను నా నీతి బోధను.

రెండు నిముషాలు నిశ్శబ్దంగా వున్న తరువాత ''చక్కగా చెప్పావే రాజా....! ఏదో మా పెద్ద వాళ్ళు మాట్లాడుకునే మాటలు యంత్రావతుగా నా మనసులో రికార్డయిపోయాయంతే. నువ్వు చెప్పాక తెలిసింది నేనెంత హేయంగా ఆలోచిస్తు న్నానో!'' అంది, సరోజ.

''నా మాటల ప్రభావం వల్ల నీలో కాస్తయినా మార్పు కలుగుతే ధన్యురాలిని.'' అన్నాను చిరునవ్వుతో.

ఆ తర్వాత - కొంత కాలానికి సరోజ అన్నయ్యకి పెళ్ళయింది. ఆ తర్వాత రెండేళ్ళకి సరోజ పెళ్ళయింది.

మరో మూడేళ్ళకు గాని మేం కలుసుకోలేక పోయాం, నేను వచ్చినప్పుడు సరోజ వుండక పోవడం, సరోజ వచ్చినప్పుడు నేను వుండక పోవడం.

దీర్ఘకాల వియోగానంతరం మొన్న దసరాల్లో యిద్దరం ఒకేసారి పుట్టిళ్ళకు రావడం తటస్థించింది.

నన్ను చూడగానే, ''ఎన్నాళ్ళకు చూసానే రాజా....!'' అంటూ పరుగున వచ్చి నన్ను వాటేసుకుంది సరోజ. ఇద్దరి కళ్ళల్లోనూ నీళ్ళు చిప్పిల్లాయి, ఇంత కాలానికి తిరిగి కలుసుకున్న మా ఆనందం ఏమని చెప్పను?

సరోజ వీపుమీద చేత్తో రాస్తూ ''సరూ....! బాగా చిక్కిపోయావు సుమా....!'' అన్నాను అనునయంగా.

శుష్కహాసం చేసి, ''నాకిప్పుడు ముగ్గురు పిల్లలు.'' అంది సరోజ.

''ఓ....అలాగా! చాలా సంతోషంగా వుందే! ముత్యాల్లా ముగ్గురన్నమాట. ఇక చాల్లెండి. స్టాప్ చేసేసారా....?''

''నాదేముందే! అంతా వాళ్ళిష్టం. నిమిత్త మాత్రంగా వుంటున్నానంతే.'' అంది సరోజ.

నిరాశా నిస్పృహలు మూర్తీ భవించినట్లున్న సరోజను చూస్తూంటే నా హృదయం ద్రవించి పోయింది.

''అదేమిటే! పిల్లల్ని కనడంలో కూడానా!'' అన్నా ఆశ్చర్యంగా.

''ఆ ప్రతి చిన్న విషయం దగ్గర్నుంచీ – నా అభిప్రాయమంటూ ఏం లేదు రాజా! ఆలోచన, నిర్ణయించడం అంతా వాళ్ళ యిష్టమే. వాళ్ళకి బుద్ధి పుడితే నాతో చెబుతారు లేకుంటే లేదు. ఖర్మం చాలక ఎప్పుడేనా 'యిలా చేస్తే బాగుంటుం దేమో' అంటే చాలు 'నీ సలహా ఎవరడిగారు-? బోడి సలహాలు చెప్పకు,' అంటారు. బొత్తిగా బానిస బ్రతుకై పోయిందే రాజా! మా ఆయన ఎప్పుడేనా, 'అది చెప్పింది బాగానే వుందే అమ్మా! పోనీ అలా చేస్తేనో!' అనేసరికి మా అత్తగారు, ఆడపడుచు సాధింపులు మొదలుపెడతారు. వాళ్ళ అబ్బాయిని నేను వల్లో వేసుకుని కొంగుకి ముడేసు కున్నానుట. సంసారంచేసే లక్షణాలు నాలో కాస్తయినా లేవుట. అంటే వాళ్ళ వుద్దేశం నేను దూబరా మనిషినని. అది వాళ్ళ పరిభాష. కానీకి అర్ధణాకి కక్కుర్తి పడలేను నేను. కూరగాయల వాళ్ళ దగ్గిర గాసగాస బేరాలు చెయ్యలేను. పిల్లల బట్టలు నా బట్టలు అన్నీ నేనే వుతుక్కుం టాను. అవసరమైతే ఆయన బట్టలూ వుతుకుతాను లాండ్రీకి పట్టుకు వెళ్ళి యిస్త్రీ చేయించుకుంటాను. ఇది పొదుపుగా వుండటం కాదా! కాని మా అత్తగారి వుద్దేశంలో కానీ అర్ధణాలకక్కూడా బేరా లాడితేనే పొదుపుగా వున్నట్లు లెక్క. 'చిన్న మొత్తాల్లో జాగ్రత్తలేనివాళ్ళు పెద్దమొత్తాల్లోనూ జాగ్రత్తపడలేరు.' అంటారు. చివరికి పిల్లల విష యంలో కూడా అంతేనే! వాళ్ళింట్లో మా ఆయనా, మా ఆడపడుచు యిద్దరే – అందుకని నేను కరువు తీరా యిల్లునిండేలా పిల్లల్ని కనిపెట్టాలిట.''

సరోజ చెప్పే తీరుకి నాకు నవ్వొచ్చింది. నాతో అదీ జత కలిపింది.

''ఇలా వుందేరాజా నా సంసారం! కాపురానికి వెళ్ళినప్పట్నించీ ప్రతి చిన్న విషయంలోనూ నన్ను వేలెత్తి చూపడానికే ప్రయత్నిస్తున్నారంటే నమ్ము. మా అత్తగారూ ఆడపడుచూ కలిసి మాది వుమ్మడి కుటుంబం, ఏ పని ఎలా చెయ్యాలో చెప్పక పోవడం, నాకు తోచినట్లు చేస్తే 'యిలా ఎందుకు చేశావు!' అంటూ చివాట్లు పెట్టడం. ఎప్పుడేనా నేను కాస్త ధైర్యం చేసి, 'ఎలా చెయ్యాలో మీరు చెప్పలేదత్తయ్యా! యిలా చెయ్యాలేమో నని చేశాను.' అన్నానో కొంప మునిగిపోయిందన్న మాటే: "ఏం అనకపోయినా మీ అమ్మ మాటకి మాట అనడం మాత్రం బాగా నేర్పింది. నువ్వంటే నువ్వని ఎదిరించటమే! పెద్దవాళ్ళంటే కాస్తయినా భయమూ భక్తీ లేవు కదా! ఇదంతా నా ఖర్మ. నన్ను వీళ్ళమొహాన పడేసి అందరిచేతా మాటలు పడుతూ వుండు పిచ్చి పీనుగా! అని ఆయనదారి ఆయన చూసుకున్నారు.'' అంటూ సాగ తీసి యిక ఆ రోజు రోజల్లా సణుగుతూనే వుంటారు.''

''ఆవిడలా నిన్ను యిష్టం వచ్చినట్లు అంటూంటే నువ్వు ముద్దరాల్లా నోరు మూసుక్కూర్చుంటావా! తిరిగి రెండని తగిన సమాధానం చెప్పక'' అంటూ విసుక్కున్నాను సరోజ మీద.

''అయ్య బాబోయ్....అలా చెబితే యింకే మన్నా వుందా....! కొంప మునిగిపోదూ....! వూరికేనే నానా మాటలూ అంటున్నారే....! ఏమన్నా అంటే యిక నన్ను బ్రతకనిస్తారా....! ఇప్పటిదాకా నోటి దగ్గిరికి వచ్చిన మాటల్ని అతి కష్టం మీద నిగ్రహించుకు వస్తున్నాను. ఏమోలే.. ఏదో ఒకనాడు ఆ రోజూ వస్తుందేమో....! భరించి....భరించి అగ్ని పర్వతంలా ఒక్కసారిగా బ్రద్దలై పోతానేమో ఎవరు చెప్పగలరు....?'' అంది సరోజ.

మా మధ్య కొన్ని నిముషాలు విషాదంగా గడిచాయి.

## సిగ్గు

వేలకు వేలు
కట్నం తీసుకొని
నా మెడకు
'ఉచ్చు' బిగిస్తున్న
మగవాడ్ని
పెళ్లాడుతున్నందుకు
నలుగురిలో
తలెత్తుకోలేక
తలవంచుకున్నానే కాని
సిగ్గుల మొగ్గనై కాదు!

—కె. వాసంతీ కిషన్‌శాస్త్రి

స్త్రీ విద్య విస్తృతం కావడంతో ఉద్యోగాలు చేసే వనితలు రోజు రోజుకూ ఎక్కువైపోతున్నారు. ఇలాంటి పరిస్థితిలో పెళ్ళయిన వెంటనే పిల్లలు కనాలంటే అది తమ వృత్తికి ఆటంకం కలిగిస్తుందని కొందరు వెనుకంజ వేస్తారు.

# తల్లి కావడానికి తగిన ప్రాయం



మరి కొందరు పెళ్ళయిన తర్వాత కొంతకాలమైనా ఎలాంటి బాదరబందీలేకుండా హాయిగా గడుపుదామన్న ఉబలాటం కొద్దీ సంతానోత్పత్తికి గడువు పొడిగిస్తారు.

ఆర్థికస్తోమత లేకపోవడంతో కాలప్రవాహానికి ఎదురీదలేక యౌవనమంతా అడవికాచిన వెన్నెలగా నిర్లిప్తంగా గడుపుతూ వయసు దాటినా కన్నె పిల్లలుగానే కుమిలిపోయేవారు ఇంకా కొందరు.

ఇలా కారణాలు కొన్ని అనివార్యాలే అయినప్పటికీ తల్లి కావలసిన ప్రాయం దాటి తల్లి కావడం ఆరోగ్యదృష్ట్యా మంచిది కాదు.

తల్లీ పిల్లల సంక్షేమంలో పౌష్టికాహారం, సామాన్య ఆరోగ్యం, చుట్టుపట్ల వాతావరణం, మొదలైనవాటితోపాటు గర్భధారణకు, సుఖప్రసవానికి, పాప ఆరోగ్యానికి—తల్లి వయసు కూడా ఎంతో ప్రాముఖ్యం వహిస్తుంది.

సాధారణంగా పదిహేనేళ్ళ నుంచి నలభై ఎనిమిది సంవత్సరాలవరకు పిల్లలుకనే అవకాశం వుంది. అయితే ఎన్నేళ్ళ ప్రాయంలో ప్రసవం జరగడం మంచిది? అన్న విషయం మీద ఇటీవల ఒక పరిశోధన జరిగింది. ఈ పరిశీలనవల్ల ఎన్నో నిజాలు తెలియవచ్చాయి.

గర్భస్రావాలు, ప్రసవకాల ఇబ్బందులు, అపాయాలు - ఇరవైయేళ్ళకు లోబడి - ముప్పైయేళ్ళకు పైబడినవారిలోనే ఎక్కువగా కనిపించాయి.

ముప్పైయేళ్ళ తర్వాత గర్భం ధరించినవారికే గర్భస్రావాలు, అరకొర ప్రసవాలు చాలా మందికి సిజేరియన్ ఆపరేషన్ ద్వారా ప్రసవాలు జరిగాయి.

వయసు మీరినవారి జననేంద్రియాలు బలహీనంగా చలనరహితంగా వుండడం వల్ల పిండం సక్రమంగా అభివృద్ధి చెందడం సాధ్యం కాదు. పర్యవసానంగా వికారమైన పిల్లలు చాలా వరకు వయోధికులైన తల్లులకే పుడుతూ వుంటారు. ముప్పైఅయిదేళ్ళకు పైబడి గర్భం ధరించే స్త్రీలకు రక్తం చెడడం, దీర్ఘకాల వాంతులు, మూత్రాశయపు ఇబ్బందులు, ప్రసవసమయంలో ఎక్కువ రక్తస్రావం మొదలైనవి ఏర్పడే ప్రమాదాలు ఎక్కువ. అందువల్ల ప్రిమెచ్యూర్ డెలివరీ జరుగుతుంది.

నిర్ణీతకాలానికన్నా ముందుగా పుట్టే శిశువుల శారీరక, మానసిక ఆరోగ్యం, మనుగడ — దినదిన గండంగా వుండడంతో వారి భవిష్యత్తు ఆశాజనకంగా వుండదు.

పాతికేళ్ళ నుంచి ఇరవైతొమ్మిదేళ్ళ లోపు తల్లులలో మిగతావారికన్నా తక్కువ గర్భస్రావాలు కనిపించాయి. ప్రసవకాల ఇబ్బందులూ చాలా తక్కువే. అందరికీ సుఖప్రసవాలే కావడంతో ఈ ప్రాయంలో పుట్టే పిల్లలకు ప్రసవకాల గాయాలు, రోగాలు కూడా తక్కువే. ప్రతి పాప కూడా ఎంతో ఆరోగ్యంగా కనబడ్డారు.

అందువల్ల —

ఇరవైయేళ్ళ నుంచి ముప్పై సంవత్సరాల లోపల సంతానవతులు కావడమే మంచిది. పాతికేళ్ళ నుంచి ముప్పైయేళ్ళ లోపు కాలమే తల్లులు కావడానికి శ్రేయస్కరమైన ప్రాయం. తొలి ప్రసవం ఈ ప్రాయంలో వుండేట్టు చూసుకోడం - ఆరోగ్యకరం; అవసరం కూడా.

—డాక్టర్

"కొన్నేళ్ళక్రితం ఒక రోజున నువ్వూ నేనూ మాట్లాడుకున్నాం జ్ఞాపకం వుందా సరోజా...." అంటూ ప్రశ్నించాను మెల్లగా.

"ఎందుకు జ్ఞాపకం వుండదు....? ఆ రోజు నేను నా జీవితంలో మరచిపోలేనే రాజా....! నువ్వానాడు నాకు జ్ఞానోదయం కలిగించావు కనుక సరిపోయిందికాని లేకుంటే నేను కూడా మా ఆడపడుచులాగే ప్రవర్తించి వుండేదాన్ని, మా అమ్మ వదిన్ని ఏమన్నా అన్నా నేను మా వదిన పక్షమే వుంటాను. మా వదిన నన్నెంతో అభిమానిస్తుందే రాజా....! మామధ్య అరమరికలులేవు. నేనంటే ఆడపడుచు — అర్ధమొగుడు అన్నంత చనువుగా గౌరవంగా వుంటుంది మా వదిన." అంటున్న సరోజను చూసి కిలకిలా నవ్వేను.

"చాలమ్మా తల్లీ ...చాలు, వదినమ్మ మీద తెగ వొలకపోసేస్తున్నావు....ప్రేమ...." మనసులో నాకెంతో ఆనందంగా వుంది. ఆనాటి నా మందలింపుతో సరోజకి ఆమె వదిన మీద వుండే అపోహ వృద్ధిపొంది ద్వేషంగా పరిణమించకుండా ఆదిలోనే నశించిపోయిందంటే.

మా యిద్దరి మధ్యా కాసేపు నిశ్శబ్దంగా గడిచిపోయింది-కాలం.

రెండు మూడు నిముషాల తరువాత చిన్నగా నిట్టూర్చి యిలా అంది సరోజ.

"నీవల్ల నాలో చాలా మార్పు వచ్చిందే రాజా....! కాని....ఏ భావాలను నీచమైనవిగా గ్రహించి నా మనసులోంచి కష్టం మీద తుడిచి వేసుకున్నానో ఆ విషపుభావాలే నా అత్తవారింట్లో ప్రజ్వరిల్లి అనుక్షణం నన్ను దహించివేస్తున్నాయి. క్షణక్షణం చిత్రహింసననుభవిస్తూ మనశ్శాంతి లేక అల్లాడిపోతున్నానే రాజా....! నువ్వు నాకిచ్చిన సలహాలాంటిదే ఎవరైనా మా అత్తగారికీ, మా ఆడపడుచుకీ యిస్తే బాగుండును. మా అత్తగారి మాటెలా వున్నా కనీసం మా ఆడపడుచయినా నాతో కాస్త ఆదరంగా మాట్లాడితే పొంగిపోయే దాన్ని. నా హృదయానికి రవంత వూరటలభించేది." అంది సరోజ గద్గద స్వరంతో!

సరోజ కన్నీటిని పమిటచెంగుతో వొత్తుతూ, "బాధపడకు - సరూ....! మనకు సాధ్యమైన సమస్యల్ని పరిష్కరించగలిగేది ఒక్క కాలమే! ఈ సమస్య నీ ఒక్కదానిదే కాదు. ఇది యింటింటి సమస్య." అన్నాను వోదార్పుగా. □